# 19

# అయిష్టంగా దేవుని సేవ చేసిన రాజు

## యూదా రాజైన అమజ్యా

## (2 రాజులు 14:1-20)

"యెవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు" (మత్తయి 6:24) అని యేసు చెప్పారు. యేసు విభక్తియైన హృదయమును గూర్చి విభక్తియైన బంధుత్వమును గూర్చి మాట్లాడుచున్నాడు. ఆయన చెప్పేదేమంటే, యుగాలన్నింటిలో ప్రజలు అలా చేయాలని ప్రయత్నించు వాస్తవమునకు బదులు, దేవునికి అంగీకారముగా ఎవరూ సేవచేయుట లేదు, అదే సమయంలో లోకానికి సేవ చేయుటకు ప్రయత్నిస్తారు.

యూదా తొమ్మిదవ రాజైన అమజ్యా కథలో, అసమయ సూత్రం యొక్క మంచి ఉదాహరణ ఒకటి కనిపిస్తుంది. లేఖనాలు, "ఇతడు తన పితరుడైన దావీదు చేసినట్టు చేయక పోయినను, యెహోవా దృష్టికి నీతిగలవాడై తన తండ్రియైన యోవాషు చేసిన ప్రకారము చేసెను" (2 రాజులు 14:3) అని చెబుతూ, అతని హృదయము విభక్తమైనదని సూచిస్తున్నాయి. అమజ్యా "మంచి చేసాడు" కాని దావీదు చేసినట్లు కాదు. దావీదు హృదయం పూర్తిగా దేవునికి అంకితమయింది, కాని అమజ్యాది కాలేదు. అతడు కేవలం తన తండ్రి చేసినట్లు చేశాడు.

అమజ్యా తండ్రియైన యోవాషు మంచి విశ్వాసము కలిగిన రాజుగా తన పరిపాలనను ప్రారంభించాడు, కాని దానిని విశ్వాసఘాతుకంతో ముగించాడు (2 దినవృత్తాంతములు 24:17-22). ఈ వృత్తాంతము 2 దినవృత్తాంతములో ఇంకా స్పష్టంగా ఉంది:

> అమజ్యా యేలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యిరువది తొమ్మిది సంవత్సరములు యెరూషలేములో ఏలెను; అతని తల్లి యెరూషలేము కాపురస్థురాలు, ఆమె పేరు యెహోయద్దాను. అతడు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెనుగాని పూర్ణహృదయముతో ఆయనను అనుసరింపలేదు (2 దినవృత్తాంతములు 25:1, 2; నొక్కి చెప్పింది నాది).

మిగతా భాగములో అతడు తనకు, పాపమునకు మరియు సాతానుకు సేవ చేశాడు. ఫలితం దేవుడతనిని గద్దించాడు, అతనిని విసర్జించాడు మరియు చివరిగా అతనిని నాశనం చేసాడు.

2 రాజులు, 2 దినవృత్తాంతములులలో అమజ్యా జీవితములో నాలుగు సంఘటనలు వివరించబడ్డాయి. ఈ సంఘటనలు వాటి ఫలితాన్ని విభక్తి హృదయం వలన వచ్చు

అపాయాన్ని వివరించాయి.

### అతని పరిపాలనా ప్రారంభము: ధర్మశాస్త్రమును అనుసరించుట

అమజ్యా పట్టాభిషిక్తుడైన తరువాత, రాజుగా స్థిరపడినప్పుడు, తన తండ్రియైన యోవాషును రహస్యముగా చంపిన వారిని అతడు చంపినట్లు (2 రాజులు 14:5),[1] బైబిలు చరిత్ర మనకు ఈ విషయాలను మొదట చెబుతుంది. రెండవ రాజులు గ్రంథకర్త ఇలా పొడిగిస్తున్నాడు,

> అయితే – కుమారుల దోషమును బట్టి తండ్రులకు మరలా శిక్షవిధింప కూడదు, తండ్రుల దోషమును బట్టి కుమారులకు మరణ శిక్ష విధింపకూడదు. ఎవని పాపము నిమిత్తము వాడే మరణ శిక్షనొందును, అని మోషే వ్రాసి ఇచ్చిన ఆజ్ఞనుబట్టి ఆ నరహంతకుల పిల్లలను అతడు హతము చేయలేదు[2] (14:6; 2 దినవృత్తాంతములు 25:4 కూడ చూడు).

ఈ మొదట తెలియజేయబడిన అమజ్యా క్రియ మోషే ధర్మశాస్త్రము ప్రకారము నెరవేర్చబడినది (ద్వితీయోపదేశకాండము 24:16).[3] ఈ సంఘటనలో అమజ్యా విభక్తి హృదయం కనిపించదు. దేవుని ధర్మశాస్త్ర ప్రకారం అతడు చర్య తీసుకొన్నాడు. అంతకు మించి ఎవరిని ఏమి అడుగలేము.

### ఎదోమీయులతో అతని యుద్ధము: సైనిక విజయం మరియు ఆత్మీయ భంగపాటు

*యుద్ధమునకు కారణములు.* అమజ్యా జీవితములో తెలియజేయబడిన రెండవ సంఘటన అతడు ఎదోమీయులతో యుద్ధము చేయుట (2 రాజులు 14:7). ఎదోము దావీదు ద్వారా జయింపబడినది (2 సమూయేలు 8:13, 14), కాని యెహోరాము పరిపాలనా కాలములో "యూదా నుండి అది విడుదల పొందినది"[4] (2 రాజులు 8:20–22) మరియు "దావీదు 50 సంవత్సరము అనుభవపూర్వకంగా స్వతంత్ర దేశముగా ఉంది."[5] యూదా సంస్థానముగా తాను గుర్తించిన దానిని జయించుటకు అమజ్యా తీర్మానించుకొన్నాడు.

*యుద్ధ నిర్వాహణ.* అమజ్యా విజయాన్ని గూర్చిన వివరాలను దినవృత్తాంతములు అందిస్తుంది. రాజు జనసంఖ్య చేసి 3,00,000 మంది సైన్యమును సమకూర్చి ఎదోముపై యుద్ధానికి వెళ్లాడు (2 దినవత్తాంతములు 25:5).

*ఇశ్రాయేలీయులలో నుండి కూలికి పని చేయువారిని కుదుర్చుకొనుట.* దానికి జత అతడు ఇశ్రాయేలు వారిలో నుండి లక్ష మంది పరాక్రమశాలులను రెండువందల మణుగుల వెండికి కుదిర్చెను (2 దినవృత్తాంతములు 25:6). అయితే, ప్రవక్త ఒకడు, విశ్వాసఘాతకమైన ఉత్తర రాజ్యము నుండి, సహాయాన్ని ఎదురు చూస్తే, ఇశ్రాయేలీయులను ఉపయోగించాలన్నా తన ప్రణాళిక చొప్పున వెళ్లితే, తప్పకుండ ఓడిపోతావని అతనిని గద్దించాడు (25:7, 8). వారిని పంపించి వేస్తే రెండువందల మణుగుల వెండిని కోల్పోవలసి వస్తుందని ప్రవక్తతో అన్నప్పుడు, "దీనికంటే మరి అధికముగా యెహోవా నీకు ఇయ్యగలడని దైవజనుడు ప్రత్యుత్తరమిచ్చాడు" (25:9). అప్పుడు అమజ్యా ప్రవక్త మాటను (ఒకవేళ అయిష్టంగానే) విధేయత చూపి ఇశ్రాయేలు సైన్యాన్ని పంపించి వేశాడు (25:10). వారు ఉగ్రులైయ్యారు, వారు ఎదోముపై దండయాత్రలో దోపుడు సొమ్మును ఎదురుచూచియుండవచ్చును (25:10). వారు ఇంటి మార్గం పట్టినప్పుడు, కొన్ని యూదా పట్టణాలపై దండెత్తి 3000 మందిని చంపి

"విస్తారమైన కొల్లసొమ్ము పట్టుకొని పోయిరి" (25:10, 13).

*యుద్ధములో విజయము.* ఇశ్రాయేలీయుల కూలి వారి సహాయం లేకుండానే, అమజ్యా సైన్యం 10,000 మంది ఎదోమీయులను చంపుట ద్వారా ఎదోమును జయించింది, మరియు తరువాత 10,000 మందిని కొండ శిఖరంపై నుండి త్రోయుట ద్వారా గొప్ప దోవ చేసింది (25:11, 12). ఎదోమీయులతో అమజ్యా యుద్ధము, సైనిక పరంగా, రాజకీయంగా విజయవంతమయ్యింది.

*ఆత్మీయ పతనము.* అయితే, ఈ సందర్భములో యూదా సైనిక విజయము ఆత్మీయ పతనంగా మారిపోయింది. ఎదోమీయులపై విజయంసాధించిన తరువాత, అమజ్యా, "శేయీరువారి దేవతలను తీసుకొని వచ్చి తనకు దేవతలుగా నిలిపి వాటికి నమస్కరించి ధూపము వేసెను" (25:14). అప్పుడు "యెహోవా కోపము అమజ్యా మీద రగులుకొనెను, ఆయన అతని యొద్దకు ప్రవక్తనొకని పంపగా అతడు – నీ చేతిలోనుండి తమ జనులను విడిపింప శక్తి దేవతల యొద్ద నీవెందుకు విచారణ చేయుదువని అమజ్యా అనెను" (25:15). అది మంచి ప్రశ్న! మానవ దృక్పథంనుండి చూచినా కూడ, యుద్ధంలో ఓడిపోయినవారు ఆరాధించు దేవతలకు మ్రొక్క న్యాయసమ్మతం కాదు! ఈ గద్దింపునకు అమజ్యా సరిగా స్పందించలేదు (25:16), అయితే ప్రవక్త అమజ్యాకు ఒక చివరిమాట చెప్పాడు, "నీవు ఈలాగు చేసి నీ ఆలోచనను అంగీకరింపకపోవుట చూచి దేవుడు నిన్ను నశింపజేయను ద్దేశించియున్నాడనెను" (25:16). తదనంతరపు యుద్ధములో అమజ్యా ఓటమి మరియు మరణము తన సొంత పాపముల యొక్క ఫలితము (25:20 కూడ చూడు)

### ఇశ్రాయేలీయులతో అతని సవాలు: గర్వం నాశనాన్ని కలుగజేస్తుంది

సంగతలు క్లిష్టమగునట్లు, ఎదోమీయులపై అమజ్యా విజయం, ఆ ప్రాంతములో గొప్ప సైనికశక్తి యూదాయేనని అతడు స్పష్టంగా ఒప్పుకొనునట్లు చేసింది; ఆ సమయంలో యూదాకన్న ఇశ్రాయేలు శక్తివంతమైనదన్న వాస్తవానికి బదులు, తనతో యుద్ధము చేయుమని ఇశ్రాయేలు రాజైన యెహోయాషును సవాలు చేశాడు. ఆ సవాలుకు అమజ్యా ఉద్దేశం స్పష్టంగా లేదు. ఒక వేళ, ఇశ్రాయేలీయుల సైనికులు వారి ఇళ్ళకు వెళ్లూతూ యూదా పట్టణాలను కొల్లగొట్టినందుకు, వారిని నాశనం చేసి పగతీర్చుకోవాలని చూచి ఉంటాడు. యూదారాజుకు ఉపయుక్తముగా ఉండునట్లు, తిరుగుబాటు చేసిన ఇశ్రాయేలు పది గోత్రములను తిరిగి పొందుటకు సరిపోయిన శక్తిగల సైన్యం తనకుందనుకొని ఉంటాడని కొందరు వ్యాఖ్యాన కర్తలు అనుకొన్నారు.

అమజ్యా సవాలుకు కారణమేదన్న కాని, ఇశ్రాయేలు రాజైన యెహోరాము అయిష్టంగాఒప్పుకొన్నాడు.[6] బేత్షెమెషు వద్ద యూదా, ఇశ్రాయేలు సైన్యములు యుద్ధం చేశారు, మరియు యూదావారు పూర్తిగా ఓడించబడినారు (2 రాజుల 14:11, 12). అమజ్యా యుద్ధములో తానే చెరపట్టబడి తీసుకొని పోబడినాడు. అప్పుడు యెహోయాషు యెరూషలేముపై దండెత్తి తిసుకొని పోబడినాడు.[7] అప్పుడు యెహోయాషు యెరూషలేముపై దండత్తి దానిని కొల్లపెట్టి, పట్టణ ప్రాకారమును నాలుగు వందల మూరల పొడుగున పడగొట్టి, కుదువ పెట్టబడినవారిని సమరయకు తిరిగి తీసికు పోయాడు (2 రాజులు 14:13, 14). అమజ్యా, అతని ప్రజలు అతని పాపము యొక్క ఫలితాన్ని పొందారు.

### అతని మరణం: తన స్వాధీనములో ఉన్నవారే చంపారు

అమజ్యా జీవితపు చివరి ఘట్టములో, అతని స్వాధీనంలో ఉన్న కొంత మంది అతనిపై కుట్ర దారులు అతనిని వెంబడించి అతనిని అక్కడ చంపారు (2 రాజులు 14:19). రహస్య హంతకులను చంపుట ద్వారా ప్రారంభమైన రాజు పాలన, తనే రహస్యముగా చంపబడుటతో ముగిసినది. ఈ కుట్ర "అమజ్యా యెహోవాను అనుసరించుట మాని వేసిన తరువాత" ప్రారంభమయినట్లు మనకు చెప్పబడినది (2 దినవృత్తాంతములు 25:27). అమజ్యాను చంపిన హంతకులు, దేవునికి అవిధేయుడై ప్రజలపైకి నాశనాన్ని తెచ్చిన పాలకుని నుండి రాజ్యమును విడిపిస్తున్నామని అనుకొని ఉంటారు. ఈ పూర్ణ హృదయుడు కాని రాజు, పూర్తిగా ఓడింపబడి, నిరాదరణకు గురై చంపబడ్డాడు.

### మన కొరకు పాఠాలు

అమజ్యా సంపూర్ణ హృదయముతో చేసిన సేవ, ప్రజలెప్పుడూ ఆయనను "పూర్ణ హృదయంతో" సేవించాలని దేవుడు కోరుకొంటాడని మనకు గుర్తు చేస్తుంది.

పాత నిబంధనలో, "నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణ ఆత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" (ద్వితీయోపదేశకాండము 6:5) అని దేవుడు చెప్పాడు. కీర్తనాకారుడు వ్రాస్తూ, రాజులు దేవునికి ఎలాంటి సేవ చేయాలో మాదిరి చూపిస్తూ వ్రాశాడు, "యెహోవాను స్తుతించుడి యథార్థవంతుల సభలోను సమాజములోను పూర్ణ హృదయముతో నేను యెహోవాకు కృతజ్ఞతాస్తుతుల చెల్లించెదను" (కీర్తనలు 111:1; 138:1 కూడ చూడు).

క్రొత్త నిబంధన కూడ అదేవిధంగా, దేవునికి పూర్ణ హృదయముతో సేవ చేయుటను కోరుతుంది. యేసు "ముఖ్యమైన ఆజ్ఞను" మరలా మరలా చెప్పాడు (మత్తయి 22:36, 37); మనం కూడ మన పూర్ణ హృదయంతో దేవుని ప్రేమించాల్సిన అవసరం ఉంది. ఒక ఉపమానములో, పరలోక రాజ్యములో ప్రవేశించుటకు కుంటి సాకులు చెప్పగూడదని, మరియు ఇతర అక్కరలు ఆయన ముందు పెట్టగూడదని, యేసు బోధించాడు (లూకా 14:16-24). ఆయన శిష్యులు మొదట ఆయన రాజ్యాన్ని వెదకాలని యేసు బోధించారు (మత్తయి 6:33), మరియు ఎవరైనా తనకన్న దేనినైనా ఎక్కువగా ప్రేమించినట్లయితే, అతడు ఆయన శిష్యుడు కానేరడని ఆయన చెప్పారు (లూకా 14:26, 27). యువకుడైన ధనవంతుని నుండి (మత్తయి 19:16-22) సమస్తమును కోరాడు. అలాగే మననుండి కోరుతున్నాడు. చాలా మంది ప్రభువు ఏమి కోరుతున్నాడో గుర్తించిన మీదట, ఆ యౌవనుడైన ధనవంతుడు లాగే స్పంధిస్తున్నారు: వారు యేసు అందించే దీవెనలు పొందలేక విచారంతో, దుఃఖముతో వెళ్లిపోతున్నారు; అయినా యేసు కోరినట్లు సమర్పించుకొనుటకు ఇష్టపడుటలేదు.

పూర్ణ హృదయపు సేవ యొక్క అవసరతను మనమెలా అన్వయిస్తాము? *మొదట, మనం క్రొత్త నిబంధన బోధను సంపూర్ణంగా విధేయత చూపుటకు ప్రయత్నించాలి.* అమజ్యా ధర్మశాస్త్రానికి సంపూర్ణంగా విధేయత చూపుటకు అది చాలలేదు. పాక్షిక విధేయతను దేవుడెప్పటికి అంగీకరించడు (మత్తయి 7:21-27). రక్షణను గూర్చి మన ప్రభువు

చెప్పినది చేయుట ద్వారా మనం కేవలం తృప్తి చెందితే చాలదు; దానికి సంబంధించి క్రొత్త నిబంధన బోధను చేస్తూ, ఆయనకు ఎప్పుడూ లోబడుతూ ఉండాలి, ఉదాహరణకు, ప్రభువు సంఘమును, ఆరాధనను నిర్వహించుట.

*రెండవది, మనము నిజమైన క్రీస్తు శిష్యులముగా పూర్ణహృదయముతో జీవించాలి.* మనం మొదట దేవుని రాజ్యాన్ని వెదకాలి, మన దేహాలను సజీవయాగంగా అర్పించాలి (రోమీయులకు 12:1, 2), మరియు "ప్రభువైన యేసునామమున" (కొలొస్సయిలకు 3:17) సమస్తమును చేయాలి. మనమెంత చేశామన్నది సంగతి కాదు, చివరకు మనం "అప్రయోజకులమైన సేవకులమని" ఒప్పుకోవాలి (లూక 17:10). ఇప్పుడు రక్షింపబడినవారు దేవుని కృప చేత మాత్రమే నిత్యము రక్షింపబడతారు.

---

సూచనలు

[1]యెహోయాషు రహస్య హత్య 2 రాజులు 12:20, 21; 2 దినవృత్తాంతములు 24:25, 26లో తెలియజేయబడినది. యెహోయాదా కుమారుని అతనే చంపాడని 2 దినవృత్తాంతములు ఆ హత్యను అతనికి ఆపాదిస్తుంది. తన తండ్రిని చంపినవారిని అమజ్యా చంపినందకు అతడు నిందింపబడెనని గ్రంథం సూచించుట లేదు. ఎవరైనా ఒక వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా చంపితే అతడు చంపబడాలనేది పాత నిబంధనలో ఉన్న బోధ. [2]అమజ్యా తన తండ్రి హంతకుల పిల్లలను చంపలేదను వాస్తవాన్ని చరిత్రకారుడు సూచించుటవలన, ఆ సమయములో అది వాడుకలేని పనిని మనం ఊహించవచ్చును. ఇతర సాంప్రదాయములో తండ్రి చేసిన పాపములకు కుటుంబము మొత్తాన్ని శిక్షించటం సర్వసాధారణం. [3]క్రీ.పూ. 800లకు దగ్గరలో నివశించిన అమజ్యా, మోషే ధర్మశాస్త్రానికి లోబడ్డాడని, ద్వితీయోపదేశకాండము ఉనికిలో ఉన్నట్లు మనం నమ్మవచ్చును, అది ఏడవ శతాబ్ది చివరి భాగములో వ్రాసినప్పటికి అది ఉనికిలో ఉందని, స్వేచ్ఛావాద పండితులు నమ్ముతారు. [4]"ఎదోమీయులు," *Nelson's New Illustrated Bible Dictionary,* ed. Ronald F. Youngblood (Nashville: Nelson, 1995), 378. [5]Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 127. [6]2 రాజులు 14:9, 10 ప్రకారం, యెహోయాషు, ముండ్ల పొద, దేవదారు వృక్షమును పోల్చి, అమజ్యా అంటే యూదా (ముండ్ల పొదని) ఇశ్రాయేలు సైనిక పాతంతో సాటిరాదని, ఇశ్రాయేలు (దేవధార వృక్షమని) ఉపమాన మొకటి చెప్పాడు. ఇశ్రాయేలు యూదాను మించి బలమైనదని, కాబట్టి అమజ్యా ఇంటలోఉండి సమాధానంగా ఉండాలని యెహోయాషు చెబుతున్నాడు. [7]కొంతమంది వ్యాఖ్యానకర్తలు ఇశ్రాయేలు రాజు తరువాత అమజ్యా చెరపట్టబడి తీసుకొని పోయిన తరువాత, అతడు తిరిగి సింహాసనానికి వచ్చాడు (ఒకవేళ ఇశ్రాయేలీయులకు కప్పం కట్టే షరతు మీద వచ్చి ఉండవచ్చును) అని నమ్ముతారు. మరొక సాధ్యత ఏమంటే, అతడు సమరయకు తీసుకొని పోబడి, యెహోయాషు మరణం వరకు (బహుశా అతని జీవిత కాలమంతా) మరియు అతని కుమారుడైన అజర్యా (ఉజ్జియా) అతనికి మారుగా రాజు అయ్యేవరక చెరలోనే ఉండిపోయాడు అనేది. ఇలా అయినట్లయితే, అజర్యా మరియు అమజ్యా పరిపాలనలు ఒకదానిపై ఒకటి ఉన్నట్ల కనిపిస్తుంది; వారు కొన్ని సంవత్సరాలు సహ రాజులగా పరిపాలించారు. R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary,* vol. 4, *1 Kings-Job* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988), 229-30, and Edwin R. Thiele, *The Mysterious Numbers of the Hebrew Kings* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 84-87*లో అంగీకరించబడినది.*